| యాకోబు వ్రాసిన పత్రిక 5వ అధ్యాయము | | James 5 |
|---|---|---|
| ఇదిగో ధనవంతులారా, మీ మీదికి వచ్చెడి ఉపద్రవములను గూర్చి ప్రలాపించి ఏడువుడి. | 1 | Go to now, ye rich men, weep and howl for your miseries that shall come upon you. |
| మీ ధనము చెడిపోయెను మీ వస్త్రములు చిమ్మటలు కొట్టినవాయెను. | 2 | Your **riches** are corrupted, and your garments are motheaten. Prov 23:4. Matt 6:19. Luke 12:21. Luke 12:33. Luke 18:22. 1st Tim 6:9. Heb 13:5 |
| మీ బంగారమును మీ వెండియు తుప్పుపట్టినవి వాటి తుప్పు మీ మీద సాక్ష్యముగా ఉండి అగ్నివలె మీ శరీరములను తినివేయును అంత్యదినములయందు ధనము కూర్చుకొంటిరి. | 3 | Your gold and silver is cankered; and the rust of them shall be a witness against you, and shall eat your flesh as it were fire. Ye have heaped treasure together for the last days. |
| ఇదిగో మీ చేలు కోసిన పనివారి కియ్యక, మీరు మోసముగా బిగబట్టిన కూలి మొఱ్ఱపెట్టుచున్నది. మీ కోతవారి కేకలు సైన్యములకు అధిపతియగు ప్రభువు యొక్క చెవులలో చొచ్చియున్నవి. | 4 | Behold, the hire of the labourers who have reaped down your fields, which is of you kept back by fraud, crieth: and the cries of them which have reaped are entered into the ears of the Lord of **sabaoth.** |
| మీరు భూమి మీద సుఖముగా జీవించి భోగాసక్తులై వధ దినము నందు మీ హృదయములను పోషించుకొంటిరి. | 5 | Ye have lived in pleasure on the earth, and been wanton; ye have nourished your hearts, as in a day of slaughter. |
| మీరు నీతిమంతుడైన వానికి శిక్ష విధించి చంపుదురు, అతడు మిమ్మును ఎదిరింపడు. | 6 | Ye have condemned and killed the just; and he doth not resist you. |
| సహోదరులారా, ప్రభువు రాకడ వరకు ఓపిక కలిగి యుండుడి చూడుడి వ్యవసాయకుడు తొలకరి వర్షమును కడవరి వర్షమును సమకూడు వరకు విలువైన భూఫలము నిమిత్తము ఓపికతో కాచుకొనుచు దాని కొరకు కనిపెట్టును గదా. | 7 | Be patient therefore, brethren, unto the coming of the Lord. Behold, the husbandman waiteth for the precious fruit of the earth, and hath long patience for it, until he receive the early and latter rain. |
| ప్రభురాక సమీపించు చున్నది గనుక మీరును ఓపిక కలిగియుండుడి, మీ హృదయములను స్థిరపరచు కొనుడి. | 8 | Be ye also patient; stablish your hearts: for the coming of the Lord draweth nigh. |
| సహోదరులారా, మీరు తీర్పు పొందకుండు నిమిత్తము ఒకనిమీదనొకడు సణగకుడి ఇదిగో న్యాయాధిపతి వాకిట నిలిచియున్నాడు. | 9 | Grudge not one against another, brethren, lest ye be condemned: behold, the judge standeth before the door. |
| నా సహోదరులారా, ప్రభువు నామమున బోధించిన ప్రవక్తలను, శ్రమానుభవమునకును ఓపికకును మాదిరిగా పెట్టుకొనుడి. | 10 | Take, my brethren, the **prophets**, who have spoken in the name of the Lord, for an example of suffering affliction, and of patience. 2nd Chron 36:16. Matt 5:12. Matt 23:37. Acts 7:52. 1st Thess 2:15. Heb 11:35 |
| సహించిన వారిని ధన్యులనుకొనుచున్నాము గదా? మీరు యోబు యొక్క సహనమును గూర్చి వింటిరి. ఆయన ఎంతో జాలియు కనికరమును గలవాడని మీరు తెలిసికొనియున్నారు. | 11 | Behold, we count them happy which endure. Ye have heard of the patience of Job, and have seen the **end** of the Lord; that the Lord is very pitiful, and of tender mercy. |
| నా సహోదరులారా, ముఖ్యమైన సంగతి ఏదనగా, ఆకాశము తోడని గాని భూమితోడని గాని మరి దేనితోడని గాని ఒట్టుపెట్టుకొనక, మీరు తీర్పుపాలు కాకుండునట్లు అవునంటె అవును, కాదంటే కాదు అని ఉండవలెను. | 12 | But above all things, my brethren, **swear** not, neither by heaven, neither by the earth, neither by any other oath: but let your yea be yea; and your nay, nay; lest ye fall into condemnation. Matt 5:34 |
| మీలో ఎవనికైనను శ్రమ సంభవించెనా? అతడు ప్రార్థన చేయవలెను ఎవనికైనను సంతోషము కలిగెనా? అతడు కీర్తనలు పాడవలెను. | 13 | Is any among you afflicted? let him pray. Is any merry? let him sing psalms. |
| మీలో ఎవడైనను రోగియైయున్నాడా? అతడు సంఘపు పెద్దలను పిలిపింప వలెను వారు ప్రభువు నామమున అతనికి నూనె రాచి అతని కొరకు ప్రార్థన చేయ వలెను. | 14 | Is any sick among you? let him call for the elders of the church; and let them **pray** over him, anointing him with oil in the name of the Lord: Gen 20:7. 1st Sam 7:5. Job 42:8 |
| విశ్వాస సహితమైన ప్రార్థన ఆ రోగిని స్వస్థపరచును, ప్రభువు అతని లేపును అతడు పాపములు చేసినవాడైతే పాపక్షమాపణ నొందును. | 15 | And the prayer of faith shall save the sick, and the Lord shall raise him up; and if he have committed sins, they shall be forgiven him. |
| మీ పాపములను ఒకనితోనొకడు ఒప్పుకొనుడి మీరు స్వస్థత పొందునట్లు ఒకని కొరకు ఒకడు ప్రార్థనచేయుడి నీతిమంతుని విజ్ఞాపన మనఃపూర్వకమైనదై బహుబలముగలదై యుండును. | 16 | Confess your faults one to another, and pray one for another, that ye may be healed. The effectual fervent prayer of a righteous man **availeth** much. Matt 18:19. 1st John 3:22 |
| ఏలీయా మనవంటి స్వభావము గల మనుష్యుడే వర్షింపకుండునట్లు అతడు ఆసక్తితో ప్రార్థన చేయగా మూడున్నర సంవత్సరముల వరకు భూమి మీద వర్షింపలేదు. | 17 | Elias was a man subject to like passions as we are, and he prayed earnestly that it might not rain: and it rained not on the earth by the space of three years and six months. |
| అతడు మరల ప్రార్థన చేయగా అకాశము వర్షమిచ్చెను, భూమి తన ఫలము ఇచ్చెను. | 18 | And he prayed again, and the heaven gave rain, and the earth brought forth her fruit. |
| నా సహోదరులారా, మీలో ఎవడైనను సత్యము నుండి తొలగి పోయినప్పుడు మరియొకడు అతనిని సత్యమునకు మళ్లించిన యెడల, | 19 | Brethren, if any of you do err from the truth, and one convert him: |

| | | |
|---|---|---|
| పాపిని వాని తప్పు మార్గమునుండి మళ్లించువాడు మరణమునుండి యొక ఆత్మను రక్షించి అనేక పాపములను కప్పివేయునని తాను తెలిసికొనవలెను. | **20** | Let him know, that he which converteth the sinner from the error of his way shall **save** a soul from death, and shall hide a multitude of sins. Matt 18:15. 1st Peter 3:1 |